ఆయిల్ పామ్ పంటలతో అధిక ఆదాయం

పెద్దపల్లి రూరల్ : రాంపల్లి రైతు వేదికలో అవగాహన ర్యాలీలో అధికారులు, రైతులు

కోల్‌సిటీ, జూన్ 10: సంప్రదాయ పంటల కంటే ఆయిల్ పామ్ సాగుతో రైతులు పెద్ద మొత్తంలోఆదాయం వస్తుందని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డా.బీ.భాస్కర రావు సూచించారు. వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుపై మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ జనగామతో పాటు పలు గ్రామాలలో రైతులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త భాస్కరరావు మాట్లాడుతూ రైతులు ప్రతి ఏటా వరి, పత్తి పంటలపైనే ఆధారపడటంతో మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేక రైతులు ఆశించిన స్థాయిలో లాభాలు రావడం లేదన్నారు. సమగ్ర పంటల ప్రణాళికను తయారు చేసుకొని సాగు చేయాలన్నారు. కూరగాయలు, పూల పంటలు సాగు చేస్తే మార్కెట్‌లో ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. డాక్టర్ నవ్య మాట్లాడుతూ వివిధ పంటలలో రసాయన ఎరువులను భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా వాడి పెట్టుబడిని తగ్గించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో కేవీకే విస్తరణ శాస్త్రవేత్త డా.వినోద్‌కుమార్, నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (హైదరాబాద్) శాస్త్రవేత్త డా.లక్ష్మణ్, మండల ఉద్యాన అధికారి జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

రైతులు సేంద్రియ ఎరువులతో ప్రయోజనం

పెద్దపల్లి రూరల్, జూన్ 10: మారుతున్న పరిస్థితులకనుగుణంగా రైతులు తక్కువ పెట్టుబడులతో ఎక్కువలాభాలు వచ్చేవిదంగా పంటలసాగు విదానాలను అవలంబించుకుంటూ వ్యవసాయం చేసుకుంటే అధిక లాబాలుంటాయని కూనారం పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త శ్రీధర్ సిద్ధి అన్నారు. మండలంలోని రాంపల్లి రైతు వేదికలో మంగళవారం వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంటల సాగులో రైతులు ఎరువులను మోతాదుకు మించి వాడరాదని అన్నారు. రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి కాంతాల అలివేణి, ఉద్యా వనశాఖ అధికారి మహేష్, ఏఈవో ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గా తొలిసారి వచ్చి..

ధర్మారం, జూన్ 10: రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ధర్మారం మండలంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రస్తుత ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్‌కు ఇటీవల జరిగిన మంత్రి వర్గ విస్తరణలో రాష్ట్ర మంత్రిగా చోటు లభించిన విషయం తెలిసిందే. ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి తొలిసారిగా మంత్రి హోదాలో లక్ష్మణ్ కుమార్ రావడంతో మార్గం మధ్యలో ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామ శివారులోని పత్తిపాక ఎక్స్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆయనకు స్వాగతం పలికారు.అక్కడ నుంచి ప్రత్యేక వాహనం ఎక్కి ధర్మారం మండల కేంద్రం దాకా పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి లక్ష్మణ్ కుమార్ పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ధర్మారం నుంచి జగిత్యాల జిల్లా ఎండపల్లి, వెల్గటూర్ మండలాల ద్వారా రాయపట్నం మీదుగా ధర్మపురికి ఆయన చేరుకున్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి

పెద్దపల్లి టౌన్, జూన్10: జిల్లాలో ఏలాంటి ప్రభుత్వ అనుమతులు పొందకుడా కోనసాగుతున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని జిల్లా విద్యాధికారి మాధవికి అందజేసిన వినతి పత్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లెల ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం డీఈఓను కలిసి జిల్లాలోని విద్యారంగ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు పెంచడం మూలంగా పేద, మధ్యతరగతి, కుటుంబాల తల్లిదండ్రులపై అధికంగా ఫీజుల భారం పడుతుందని ఆవేదన చెందారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కటినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల గుర్తించి వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకుంటే ఆందోళన కార్యకరమాలు నిర్వహిస్తామని చెప్పారు. నాయకులు గద్దల సిద్ధార్థ, అర్నకొండ ఆదిత్య, అభిరామ్, శశాంక్చ, అభినవ్ పాల్గొన్నారు.

ఈ దారిలో రాకపోకలు సాగేదెలా?

నీళ్లు చల్లింకపోవడంతో దుమ్ముతో నిండిన రోడ్డు

నీళ్లు చల్లింకపోవడంతో దుమ్ముతో నిండిన రోడ్డు

కాల్వశ్రీరాంపూర్, జూన్10 : కాల్వశ్రీరాంపూర్ ఓదెల మండలం పొత్కపల్లి వరకు వేస్తున్న రోడ్డు పై ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిమలో పెట్టుకొని పోవాల్సిందేనని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు పై కంకర వేసి వదిలేయడంతో రోడ్డుపై నుంచి భారీ వాహనాలు వెళ్తుంటే విపరీతమైన దుమ్ముతో వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. రోడ్డు పై కంకర వేసి వదిలేశారు తప్ప, కంకర పై నీళ్లు పట్టించుకోక పోవడంతో, రోడ్డు పై వచ్చే దుమ్ము వాహనదారుల కండ్లలో పడి వాహనాలు నడపలేక పోతున్నారు. పనులు మొదలైనప్పటికి సంభందింత అధికారులెవ్వరు ఇటువైపు వచ్చిన దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. పనుల్లో నాణ్యత పాటించడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. రోడ్డుపై దుమ్ము రాకుండా నీళ్లు పట్టించాలనే నిబంధన ఉన్నప్పటికీ అవేమి పట్టించుకోకుండా, ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎదురెదురుగా వాహనాలు వస్తే కిందకు దిగాలంటే ఇరువైపుల కంకర ఉండడం వల్ల పక్కకు వెళ్ళ లేని పరిస్థితి. మరో వైపు దుమ్ము. ఈ విషయమై సంభందింత అధికారులు స్పందించి రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా చూడాలని కోరుతున్నారు. ఈ విషయమై సంబందిత ఏఈ గుణశేఖర్‌రెడ్డి ని వివరణ కోరగా కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డుపై వేసిన కంకరపై నీళ్లు పట్టించే విదంగా చూస్తామన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. మూగజీవాల మృతి

- 11కేవీ విద్యుత్తు స్తంభానికి అల్లుకున్న చెట్ల తీగెలు
- వైర్లకు చెట్ల తీగెలు తాకి ఇన్స్‌లేటర్
- పగిలి షాక్‌తో జీవాల మృత్యువాత
- ఆఘుమేఘాల మీద మరమ్మత్తులు చేయించిన ట్రాన్స్‌కో అధికారులు
- వేసవి కాలంలో చెట్ల కొమ్మలు, పొదల తొలగింపులో నిర్లక్షం

ధర్మారం,జూన్10: అధికారుల నిర్లక్ష్యం కారణంగా మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. ఏటా వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ స్తంభాల కింద ఉన్న చెట్ల కొమ్మలు, స్తంభాలకు అల్లుకున్న చెట్ల తీగలను తొలగించి సరి చేయాలి. కాని ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యం వలన కటికెనపల్లి శివారులో 11 కేవీ విద్యుత్ స్తంభంపై ఉన్న ఇన్స్‌లేటర్ పగిలి విద్యుత్తు సరఫరా అయ్యింది. దీంతో చామనపల్లిలోని గొర్రెల పెంపకందారులకు చెందిన 40 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. వ్యవసాయ భూములను ఆనుకున్న వొర్రె పక్కన స్తంభం వద్ద ఈ సంఘటన జరిగింది. రైతులు వ్యవసాయ పనులు చేస్తున్న సమయంలో కాని, లేదా తాజాగా గొర్రెలు మరణించిన అట్టి స్థలంలో పొరపాటున విద్యుత్తు సరఫరా జరిగిన వొర్రె నీటిలో గొర్రెల పెంపకందారులు దాటితే మూగ జీవాల మాదిరిగా వారు కూడా ప్రాణాలు కొల్పోయే వారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. కాని మూగ జీవాల మరణానికి ట్రాన్స్‌కో శాఖ అధికారులు నిర్లక్ష్యమేనని గొర్రెల పెంపకందారులు, గ్రామస్తులు ఆరోపించారు. ఈ సమాచారంతో ధర్మారం ట్రాన్స్‌కో ఏఈడీ విజయ్ గోపాల్ సింగ్, ధర్మారం ఏఏఈ ఎండీ ఖాసీం అక్కడకు చేరుకున్నారు.వారి కళ్లముందే ప్రమదానికి కారణమైన విద్యుత్తు స్తంభానికి అల్లుకున్న చెట్ల తీగెలు కనిపించాయి. దీన్నిబట్టి వేసవి కాలంలో స్తంభానికి అల్లుకున్న చెట్ల తీగెలు తొలగించక పోవడంతో ప్రమాదం జరిగి మూగజీవాలు బలైనాయని తేటతెల్లమైంది.ఈ సంఘటనతో అప్రమత్తమైన సదరు అధికారులు వెంటనే తమ సిబ్బందితో ఆఘుమేఘాల మీద విద్యుత్తు స్తంభానికి అల్లుకన్న చెట్ల తీగెలను తొలగించే చర్యలు చేపట్టడం గమనార్హం. స్తంభంపైకి ఎక్కడానికి చెట్ల తీగెలు అల్లుకొని ఉండగా, వాటిని అతి కష్టం మీద వారు తొలగించారు.ముందుస్తుగా వర్షాలు రాకముందే వేసవి కాలంలో విద్యుత్తు స్తంభాల చుట్టు ఉన్న చెట్ల పొదలను తొలగించటంతో, స్తంభాలకు అల్లుకున్న చెట్ల తీగెలను తొలగింపు చర్యలు చేపడితో మూగ జీవాల ప్రాణాలు పోయేవి కాదు కదా అని ఆ గ్రామస్తులు అక్కడ చర్చించుకోవటం కనిపించింది.ట్రాన్స్‌కో శాఖ అధికారుల తీరు 'చేతులు కాలాకా.. ఆకులు పట్టుకున్న చందంగా' ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి స్వరూపరాణి

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

పెద్దపల్లి రూరల్, జూన్ 10: కోర్టు పరిధిలోని చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే ఎలాంటి సమస్యలకు అయినా పరిష్కారం దొరుకుతుందని జిల్లా న్యాసేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి కే స్వప్నరాణి అన్నారు. మండలంలోని మూలసాలలో మంగళవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో జడ్జి పాల్గొ ని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీగల్‌ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు నుచ్చు శ్రీనివాస్‌యాదవ్, భాను, న్యాయవా దులు ఠాకూర్ హన్మాన్‌సింగ్, ఝూన్సీ, శరత్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మందుబాబులు

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 10: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులకు డ్రంక్‌అండ్‌డ్రైవ్‌లో పట్టుబడిన 25మంది మందుబాబులు మంగళవారం సామాజిక శిక్షతో గోదావరిఖని ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసులో కోర్టు డ్యూటీ ఆఫీసర్ అభి గోదావరిఖని ఆదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ సారిక ముందు పరుచగా న్యాయమూర్తి మొక్కలు నాటాలని సామాజిక శిక్ష తీర్పుతో మందుబాబులు పాఠశాల ఆవరణను శుభ్రం చేసి మొక్కలు నాటారు.

సకాంలో రుణాలు తిరిగి చెల్లించాలి

ఎలిగేడు,జూన్ 10 : రైతులు ఏడాదిలో తీసుకున్న పంట రుణం సకాలంలో తిరిగి చెల్లించినవారికి 10శాతం పెంచి రుణం ఇస్తామని ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ రైతులకు సూచించారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఆవరణలో జరిగిన రైతుల వ్యవసాయ రు ణాల అవగాహన వారోత్సవాల సదస్సులో ఆయన మాట్లాడారు. కేసీసీ వ్యవసాయ రుణాల రెన్యువల్ ఏడాదిలోపు తీసుకున్న రైతులకు 3శాతం వడ్డీపై ఋణాన్ని పొందవచ్చునని రీజినల్ మేనేజర్ రవీందర్‌కుమార్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా రైతులు వ్యక్తపరిచిన పలు అనుమానాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో సీఎం క్రెడిట్ పురుషోత్తం, బ్రాంచి మేనేజర్ అమరేందర్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకాంత్, అకౌంటెంట్ నాగరాజు, తాండ్రాల శ్రీనివాస్, సుల్తాన్‌పూర్, లాలపల్లి మాజీ సర్పంచుఏలు అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, సింగిరెడ్డి ఎల్లవ్వరాజేశ్వర్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్‌ఈ మెగా క్యాంపస్ ఏర్పాటు చేయాలి

గోదావరిఖని, జూన్ 10: సింగరేణి ఆర్జీ-1 పరిధిలో అధిక ఉద్యోగుల దృష్ట్యా వారి పిల్లలకు సీబీఎస్‌ఈ సిలబస్ కోసం యాజమాన్యం స్థానికంగా అన్ని వసతులతో సీబీఎస్‌ఈ మెగా క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని టీబీజీకేఎస్ ఆర్జీ-1 ఉపాధ్యాక్షుడు వడ్డెపల్లి శంకర్ సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జీ శ్రీనివాస్‌ను కోరారు. మంగళవారం ఆర్జీ-1కు విచ్చేసిన ఎడ్యుకేషన్ సోసైటీ కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేసి విన్నపించారు. ఆర్జి-2 పరిధి సింగరేణి పాఠశాలలో యాజమాన్యం కొత్తగా ప్రవేశపెడుతున్న సీబీఎస్‌ఈ సిలబస్‌తో స్థానికంగా సంస్థ ఉద్యోగుల పిల్లల అందరికి అడ్మిషన్‌లు లభించే అవకాశం లేదన్నారు. 406సీట్లకు గాను 1600 ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం కార్మికుల పిల్లలకు కేటాయించిన రిజర్వేషన్‌ను 90శాతంకు పెంచాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇక్కడ టీబీజీకేఎస్ నాయకులు చెల్పూరి సతీశ్, చల్లా రవీందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

స్కూటీని ఢీకొన్న లారీ..

పెద్దపల్లి కమాన్, జూన్ 10 : జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాల ముందు మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువతులు గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం.. ఇంజినీరింగ్ విద్యార్థినిలు ఓమసియా, అక్షయ స్కూటీపై కళాశాలకు వస్తున్న క్రమంలో లారీ ఒక్కసారిగా వచ్చి ఢీకొనడంతో, స్కూటీపై ఉన్న విద్యార్థినిలకు గాయాలయాలయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

జిమ్‌ను సందర్శించిన సోహైల్

జ్యోతినగర్, జూన్ 10: ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లోని ట్రూ ఫిట్ జిమ్ సెంటర్‌ను మంగళవారం బిగ్‌బాస్ ఫేం, సినీ నటుడు సోహైల్ సందర్శించారు. జిమ్‌లో ఫిట్‌నెస్ ఎక్విప్‌మెంట్, శుభ్రత, సదుపాయలపై ప్రశంసలు కురిపించారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశాలు

పెద్దపల్లి, జూన్10: 2025 -26 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో 3, 5, 8వ తరగతుల్లో ప్రవేశాలకు జిల్లాలోని గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థుల కోసం 5 సీట్లు కేటాయించారని తెలిపారు. ఈనెల 17 లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఈనెల 20న లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. వివరాలకు ఫోన్ నంబర్ 9652118867లో సంప్రదించాలని సూచించారు.

కవికి జాతీయస్థాయి అవార్డు

జూలపల్లి, జూన్ 10 : జూలపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కవి, రచయిత సామల కిరణ్‌కు కవితల పోటీల్లో జాతీయస్థాయి అవార్డు దక్కింది. కిరణ్ వెంకట్రావ్‌పల్లిలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కర్క ముత్తారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన పోటీల్లో 'కర్మజీవి' వచన కవిత మొదటిస్థానంలో నిలిచింది. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మంగళవారం నిర్వహించిన పోటీలకు 300 కవితలు పోటీపడ్డాయి. ఈ సందర్భంగా ప్రముఖ కవి ఏనుగు నరసింహారెడ్డి, కాళోజీ పురస్కార్ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరెడ్డి కలిసి కిరణ్‌కు శాలువా కప్పి జ్ఞాపిక, ప్రసాంశా పత్రం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మధుకర్ వైద్యుల, చదువు వెంకటరెడ్డి, గుడికందుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

రోస్టర్ రికార్డుల పరిశీలన

రామగిరి, జూన్ 10: సింగరేణి ఆర్జీ-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో ఎస్సీ రిజర్వేషన్ ప్రకారం రోస్టర్ విధానంలో చేపట్టిన నియామకాలు, ఉద్యోగోన్నతులపై చీఫ్ లైజన్ ఆఫీసర్ దుర్గం రాంచందర్, కమిటీ సభ్యులు రాజేశ్వర్, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, తిరుపతి, మహేశ్ ఆరా తీశారు. ఈమేరకు ఆర్జీ-3 జీఎం నాగేశ్వరరావు, ఇతర అధికారులు ముందుగా వారికి స్వాగతం పలికారు. అనంతరం నియామకాలు, ఉద్యోగోన్నతుల్లో పాటిస్తున్న విధానాలను పర్సనల్ అధికారి సుదర్శనం కమిటీకి అందజేశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సివిల్ విభాగం ద్వారా నిర్వహిస్తున్న వివిధ కాంట్రాక్ట్‌లలో ఎస్సీ రిజర్వేషన్ అమలును పరిశీలించారు. ఎస్సీ రిజర్వేషన్ నిష్పత్తి ప్రకారం వివిధ గనులు, విభాగాల్లో ఉన్న ఖాళీలు నింపడానికి సరిపడా ఉద్యోగులు లేనందున అభ్యర్థులకు ఏరియాలో ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలు అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని ఉద్యోగుల సంఘం ప్రతినిధులను కోరారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ ఈఎంలు రాంమ్మోహన్, సత్యనారాయణ, విభాగాధిపతులు చంద్రశేఖర్, రాజేంద్రకుమార్, ఎస్సీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బత్తుల శంకర్, బాలంకుస్, శ్రీనివాస్, ఉదయ్‌కుమార్, శంకర్, రమేశ్, రాజేష్‌కుమార్, భాస్కరరాజు, శంకర్, దయాల్ శర్మ, శ్రీనివాస్, గుర్రం శ్రీహరి, మతిన్ హుస్సేన్, రాజేశం, సూపరింటెండెంట్ సురేశ్‌బాబు, శ్రావణి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు చేయించాలి

పెద్దపల్లి, జూన్10: జిల్లాలోని గర్భిణులకు ప్రతి నెల తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించాలని డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలకు సూచించారు. కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో మంగళవారం నోడల్ పర్సన్స్‌తో ఆమె సమావేశమై మాట్లాడారు. ప్రతి గర్భిణీని గుర్తించి ఎర్లీ రిజిస్ట్రేషన్ (12 వారాల లోపు) చేయలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ ప్రతి నెల మొదటి వారంలో అన్ని పంచాయతీల్లో నిర్వహించాలన్నారు.సమావేశంలో ఆశ నోడల్ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబుకు విడ్కోలు

గోదావరిఖని, జూన్ 10: ఆర్జీ-1 పరిధిలో డీజీఎం పర్సనల్‌గా విధులు నిర్వహించే డీ కిరణ్‌బాబు ఎస్‌టీపీపీ జైపూర్ విద్యుత్ పవర్ ప్లాంటుకు బదిలీతో ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ రిలివింగ్ ఉత్తర్వులు అందజేసి వీడ్కోలు పలికారు. మంగళవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కిరణ్‌బాబును శాలువలతో ఘనంగా సన్మానించి విడ్కోలు పలికారు. ఇక్కడ ఎస్ ఓటు జీఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఎజీఎం ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మీభాయి, మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, అధికారులు కుమారస్వామి, పర్చేస్ అధికారి బీమా, ఐటీ అధికారి రాజేశ డివైఎస్‌పీ వరప్రసాద్, వీరారెడ్డి, దేవాచారి, రమేశ్, చారి, అన్వేశ్ ఉన్నారు.

ఉపాధి పనులపై శిక్షణ

జూలపల్లి, జూన్ 10 : జూలపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామీణ ఉపాధి హామీ పనుల నిర్వహనపై మంగళవారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీడీ సత్యనారాయణ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో నాణ్యమైన పనులు చేపట్టేలా కూలీలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. కూలీలకు వేతనాలు ఎక్కువ వచ్చేలా పనులు కల్పించాలని సూచించారు. మొక్కల పెంపకం కేంద్రాలు, గ్రామ పంచాయతీల్లో 7 రకాల రికార్డులు, రిజిష్టర్లు నిర్వహనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వివరించారు. రిసోర్స్ పర్సన్లు బొంగాని వెంకటేశం, రంజిత్ శిక్షణ ఇచ్చారు. ఇక్కడ ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి, ఏపీవో సదానందం, టీఏ శ్రీకర్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కుల్ఫీ లో ఈగ ..

కాల్వశ్రీరాంపూర్, జూన్10: కాల్వశ్రీరాంపూర్‌లో ఓ వ్యక్తి కొనుగోలు చేసి కుల్ఫీ ఐస్ క్రీం లో ఈగ కనిపించడంతో అవాక్కయ్యాడు. ఐస్ క్రీం బండి వద్దకు వెళ్లిన ఓ వ్యక్తి మంగళవారం ఐస్ క్రీం కొనుగోలు చేయగా.. అందులో ఈగ కనిపించింది. ఇదేమిటని సదరు వ్యక్తిని నిలదీయగా, తనకేమి తెలియదని, ఫ్యాక్టరీలో తయారైందంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు బాధితుడు తెలిపాడు. చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి ఐస్‌క్రీం కంపెనీ యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రమాదవశాత్తు రైతు మృతి

మంథని రూరల్, జూన్10: ప్రమాదవశాత్తు చెరువులో పడి రైతు మృతి చెందిన సంఘటన మంథని మండలం నాగారం గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం నాగారం గ్రామానికి చెంది న జక్కుల రాజ కొమురయ్య (49) అనే రైతు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఆయన భార్య ప్రమీల ఫిర్యాదు చేసింది. పోలీసుల, స్థానికుల వివరాల ప్రకారం.... జక్కుల రాజయ్యకు చెందిన పాడి పశువు చెరువులో ఉండగా, పాడి పశువులు తీసుకువచ్చే క్రమంలో జక్కుల రాజయ్య చెరువులోకి వెళ్లారు. చెరువులో ఉన్న గుంతలో పడి ఆయన మృతి చెందారు. గ్రామానికి చెందిన బూడిద గట్టయ్యచెరువు ఒడ్డున మృతుడు రాజయ్యకు సంబంధించిన బట్టలు చెప్పులు ఉండడంతో వారి బంధువులకు సమాచారం అందించారు. గ్రామస్తులందరూ చెరువులో గాలించగా రాజయ్య మృతదేహం ఆచూకీ లభించింది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంథని పోలీసులు సంఘటన స్థలం చేరుకుని విచారిస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PASSPORT LOST

★Bhukya Ganesh S/o.Lingam H.No. 2-26, R/o. Vanpalle, Vernapally Mandal Rajanna Sircilla Dist. My Passport No.H8339529 Lost By travelling from Vanpalle to Sircilla. If any one Find Please Call me : 9494993998
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

1-9 తరగతులకు సీబీఎస్‌ఈ సిలబస్

గోదావరిఖని, జూన్ 10: ఆర్జీ-1 పరిధి సింగరేణి కాలరీస్ హైస్కూల్ సెకాటర్3లో ఈ విద్యా సంవత్సరం ఒకటి నుంచి 9వ తరగతి వరకు సీబీఎస్‌ఈ సిలబస్‌ను ప్రవేశపెడుతున్నట్లు సింగరేణి కాలరీస్ సోసైటీ కార్యదర్శి జీ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆర్జీ-1 పర్సనల్ విభాగానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యాసంస్థలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం అకాడమిక్స్, క్రీడలు అథ్లెటిక్స్, మ్యూజిక్, ఎన్‌సీసీ, స్కౌట్‌అండ్‌గైడ్స్‌లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించాలని సంస్థ సీఎండీ నాయకత్వంలో పారదర్శకంగా అడ్మిషన్‌ల్లో 80శాతం కార్మికుల పిల్లలకు, 20 శాతం ఇతరులకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పర్స